APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | బుధవారం 30 సెప్టెంబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 92 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## సాంకేతికత, నైపుణ్యాలతోనే
# దేశాభివృద్ధి సాధ్యం



- అమెరికాకు 100 ఏళ్లు పట్టింది, భారత్‌కు 20 ఏళ్లు చాలు
- విజయవాడలో జరిగిన మిషన్ కర్మయోగి వర్క్‌షాప్
- ఉద్యోగుల సామర్థ్య పెంపులో ఏపీకి జాతీయ స్థాయిలో తొలి ర్యాంక్
- విజేతలకు అవార్డులు అందజేసి ప్రసంగించిన సీఎం చంద్రబాబు
- రెండో స్థానంలో కర్ణాటక, మూడో స్థానంలో ఒడిశా

**అమరావతి**

అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి అమెరికాకు వందేళ్లు పడితే, ఆసియా దేశాలకు ఆరు నుంచి ఏడు దశాబ్దాలు పడితే, చైనాకు 45 ఏళ్లు పట్టిందని, కానీ నేటి భారత్‌కు ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి 20 ఏళ్లు చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. సరైన నాయకత్వం, సాంకేతికత, అపారమైన యువశక్తితో ఈ అద్భుతాన్ని సాధించగల సత్తా భారత్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో మంగళవారం జరిగిన 'మిషన్ కర్మయోగి' వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచడంలో (కెపాసిటీ - మిగతా3లో




## వివేకా హత్య కేసులో
# లబ్ధిదారుడు జగనే

- వివేకా హత్య కేసులో అంతిమ లబ్ధిదారుడు జగనేనన్న మంత్రి అనగాని
- ఈడీ, సీబీఐ విచారణతో భయపడే ధర్నాల డ్రామాలు ఆడుతున్నారని ఆరోపణ
- డైవర్షన్ రాజకీయాలు మాని నిజాలు చెప్పాలని జగన్‌కు డిమాండ్
- ఉపాధ్యాయుడి మరణంపైనా వైసీపీ శవ రాజకీయం చేస్తోందని విమర్శ
- సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ

**మంగళగిరి**

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అసలైన, అంతిమ లబ్ధిదారుడు మాజీ ముఖ్యమంత్రి జగనేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఈడీ, సీబీఐ దర్యాప్తు ముమ్మరం కావడంతో తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదులుతున్నాయని, అందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకు - మిగతా3లో

## 'తరంగ్ శక్తి' విన్యాసాల్లో అమెరికా ఏఫ్-35 యుద్ధ విమానాలు ఎంట్రీ



- హర్షం వ్యక్తం చేసిన యూఎస్ ఎంబసీ
- సెప్టెంబర్ 26-అక్టోబర్ 12 వరకు రాజస్థాన్‌లో 'తరంగ్ శక్తి' విన్యాసాలు
- ఈ సైనిక విన్యాసాల్లో యూఎస్‌కు చెందిన ఏఫ్-35 యుద్ధ విమానాలు అరంగేట్రం




## భారత్- చైనా మధ్య సంబంధాలు గతంతో పోలిస్తే మెరుగ్గా ఉన్నాయి

- సరిహద్దు సమస్యలు పరిష్కారం కావడంతో ఇరు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని వెల్లడి
- న్యూయార్క్‌లో 'ఆసియా సొసైటీ'లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్




# మోదీ రాజీనామా చేయాలి

- సీఈసీని వెంటనే తొలగించాలి: కాంగ్రెస్ డిమాండ్
- ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు
- ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలని సీడబ్ల్యూసీ డిమాండ్
- తొలగించిన 13.30 కోట్ల ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని కోరిన కాంగ్రెస్
- దేశవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలు చేపడతామని ప్రకటన

## సామాన్యులకు
# తీపికబురు

- రైతుబజార్లలో రూ.35కే కిలో ఉల్లి
- ధరల స్థిరీకరణలో భాగంగా సబ్సిడీ ధరకు ఉల్లిపాయలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఉల్లి ధరల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి
- రైతు బజార్లలో కిలో ఉల్లి రూ. 35కే విక్రయం
- మొదటి దశలో విజయవాడలో రేపటి నుంచి అమ్మకాలు
- కుటుంబానికి నెలకు 2 కిలోల చొప్పున పంపిణీ



**అమరావతి**

మార్కెట్లో ఉల్లి ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులకు తీపికబురు అందించింది. ధరల స్థిరీకరణలో భాగంగా సబ్సిడీ ధరకు ఉల్లిపాయలను అందించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రైతు బజార్లలో కిలో ఉల్లిపాయలను కేవలం రూ. 35కే విక్రయించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. సబ్సిడీ ఉల్లి విక్రయాలను - మిగతా3లో



## మహిళలను ఇళ్లలో బంధించడం సమస్యకు పరిష్కారం కాదు

- జెన్‌జీ గళం విప్పాలి: రాహుల్
- మహిళలకు మరింత భద్రత కల్పించాలని నిరసనలు చేస్తున్న విద్యార్థులు
- వారికి మద్దతు తెలిపిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- జెన్‌జీ యువతులు ఈ నిరసనల్లో పాల్గొనాలని పిలుపు

## సంక్షేమం, అభివృద్ధి
# మా మంత్రం



- పల్లె పండుగ 3.0 ప్రారంభం.. గ్రామాలకు రూ.11,085 కోట్లు: సీఎం చంద్రబాబు
- ఉదయగిరిలో 'పల్లె పండుగ-3' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రోడ్ల అభివృద్ధికి రూ.1,185 కోట్లు కేటాయించినట్లు ప్రకటన
- గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనతో తమ రెండేళ్ల పాలనను పోల్చిన ముఖ్యమంత్రి
- వెలిగొండ ఫేజ్-2 పూర్తితో పాటు ఉదయగిరి ప్రాంతానికి పలు ప్రాజెక్టులు మంజూరు
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే ఎన్డీయే ప్రభుత్వ మంత్రమని స్పష్టీకరణ

**నెల్లూరు**

రాష్ట్రంలోని పల్లెల్లో నవోదయానికి నాంది పలుకుతూ ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'పల్లె పండుగ-3' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం రామాపురంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన కోసం రూ.11,085 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు సీఎం - మిగతా3లో

## గత ప్రభుత్వంతో పోలిస్తే పది రెట్ల అభివృద్ధి

- చంద్రబాబు విజన్, మోదీ సహకారంతో గ్రామీణ ప్రగతి పరుగులు పెడుతోంది
- 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- రూ.1.30 లక్షల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడతామన్న పవన్

## దేశవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఎన్ఐఏ సోదాలు




- ఆరుగురు అరెస్ట్- కీలక పత్రాలు, ఫోన్లు స్వాధీనం
- ఆరుగురు అనుమానితులను అరెస్ట్ చేసినట్లు చెప్పిన జాతీయ దర్యాప్తు సంస్థ
- ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లతో సహా అనేక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు


## రాయల సీమ



అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## గోవుల సంరక్షణకే మినీ గోకులాలు..!!

ఎమ్మెల్యే సింధూర రెడ్డి

....రైతులకు భారం పడకుండా కూటమి ప్రభుత్వం అండ

.....పుట్టపర్తి నియోజకవర్గంలో రూ.11.33 కోట్లతో 529 గోకులాలు మంజూరు

....నాలుగు గ్రామాల్లో భూమి పూజ చేసిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



# హక్కుల పగ్గాలు మీ చేతికే!






ఎస్సీ లీజుదారులు, వారసులకు భూ హక్కులు...!

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత

వీజెడ్.హెచ్.డీ.సీ. భూముల క్రమబద్ధీకరణకు అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం

మొదటగా మైదుకూరు నియోజకవర్గంలో 150 మందికి 150 ఎకరాలపై హక్కుల కల్పనకు చర్యలు

....భయాందోళనలకు తెరదించుతూ త్వరలో పట్టాదారు పాస్‌బుక్కులు పంపిణీ



**కడప, సెప్టెంబరు 29: తెలుగు స్వరం.**

తరతరాలుగా భూములను సాగు చేసుకుంటూ హక్కులు లేక ఇబ్బందులు పడుతున్న అర్హులైన ఎస్సీ లీజుదారులు, వారి చట్టబద్ధ వారసులకు భూ హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వారి జీవితాల్లో కొత్త భరోసాను నింపుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత అన్నారు. జెడ్.హెచ్.డీ.సీ. భూములను నిబంధనల మేరకు క్రమబద్ధీకరించి అర్హులకు డీకేటీ పట్టాలు, పట్టాదారు పాస్‌బుక్కులు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.మంగళవారం కడప కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా స్థాయి అసైన్‌మెంట్ సమీక్ష కమిటీ సమావేశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జేసీ డా. నిధి మీనా, రెవెన్యూ అధికారులు పాల్గొని జెడ్.హెచ్.డీ.సీ. భూముల క్రమబద్ధీకరణ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో తమ తాతముత్తాతల కాలం నుంచి భూములను అనుభవిస్తున్నప్పటికీ సరైన హక్కులు లేక భయాందోళనలతో జీవిస్తున్నామని పలువురు ఎస్సీ కుటుంబాలు తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో అర్హత, భూ స్వాధీనం, రెవెన్యూ రికార్డులు, గ్రామసభల్లో వచ్చిన అంశాలను పరిశీలించి సుమారు 150 మంది లబ్ధిదారులకు 150 ఎకరాల భూమిని అసైన్‌మెంట్ కమిటీ ద్వారా ఆమోదించినట్లు వెల్లడించారు.అర్హులైన వారికి త్వరలోనే వారి గ్రామాలకు వెళ్లి భూములకు సంబంధించిన ధ్రువపత్రాలను అందించడంతో పాటు వెబ్‌ల్యాండ్ రికార్డులను నవీకరించి, రాజముద్రతో గౌరవంగా పట్టాదారు పాస్‌బుక్కులు అందజేస్తామని మంత్రి తెలిపారు. భూమిపై హక్కు కల్పించడం ద్వారా ఆయా కుటుంబాలకు భరోసా, ఆత్మవిశ్వాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత ఆధ్వర్యంలో జరిగిన అసైన్‌మెంట్ కమిటీ సమావేశంలో ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యలకు - మిగతా3లో

# ఇంటింటా ఓ పారిశ్రామికవేత్త...!!



....పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలి

....జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

....ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోంది

.....ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

....ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

....ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్







## సీమ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్..!!

.....శ్రీ సత్యసాయి జిల్లాను మరింత ప్రగతిపథంలోకి తీసుకెళ్లడమే లక్ష్యం

....రూ. 1,00,000 కోట్ల ప్రాజెక్టు వ్యయంలో రైతులకు భారీ ఊరటలి

.....ఎల్ నినో’ ప్రభావం దృష్ట్యా టార్గెట్‌తో నిమిత్తం లేకుండా ఫామ్ పాండ్స్, వీడ్ మ్యాట్ సౌకర్యాలులి

.....ఆంధ్రప్రదేశ్ ‘ఫ్రూట్ బౌల్’ గా మన జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్దాం

.....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**కొత్తచెరువు,సెప్టెంబర్, 29: తెలుగు స్వరం.**

శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం నారేపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన “రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్” పై ప్రత్యేక అవగాహన వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాయల సీమ ప్రాంతం ఉద్యాన పంటలకు ప్రసిద్ధి చెందిందని, అందులోనూ శ్రీ సత్యసాయి జిల్లా వివిధ రకాల తోటపంటల సాగులో అగ్రగామిగా నిలుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే “ఫ్రూట్ బౌల్” గా గుర్తింపు పొందిందని గౌరవ జిల్లా కలెక్టర్ కొనియాడారు. రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ. 1,00,000 కోట్లు (లక్ష కోట్లు) అని కలెక్టర్ తెలిపారు. రూ. 40,000 కోట్లు -- ప్రభుత్వ వాటారూ. 60,000 కోట్లు -- ప్రైవేట్ భాగస్వామ్య / రైతుల వాటా ఈ బృహత్తర పథకాన్ని జిల్లాలోని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుతం నెలకొన్న ‘ఎల్ నినో’ వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా, నీటి నిల్వ మరియు సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వీడ్ మ్యాట్ మరియు ఫారం పాండ్స్ ప్రాముఖ్యతను రైతులకు వివరించాలి.జిల్లాలో ఎలాంటి టార్గెట్లతో నిమిత్తం లేకుండా అర్హులైన ప్రతి రైతుకూ ఈ పథకాలను విస్తృతంగా అమలు చేయాలని ఉద్యానవన శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ వర్క్‌షాప్‌లో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, జిల్లా ఉద్యాన అధికారి జయకుమార్ బాబు, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి దేవానంద్, జిల్లా డాట్ సెంటర్ అధికారి బాలాజీ నాయక్, అగ్రికల్చర్ కమిషనరేట్ స్పెషల్ ఆఫీసర్ మాధవి లత, కొత్తచెరువు మరియు బుక్కపట్నం మండలాల తహశీల్దార్లు, వ్యవసాయ అధికారులు, పుట్టపర్తి ఉద్యాన అధికారి నవీన్ కుమార్, అలాగే కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి చేయండి






## విద్యార్థులకు చదువు, నాణ్యమైన భోజనం అందేలా చూడాలి

### టీడీపీ సీనియర్ నాయకులు నీరుగంటి చంద్రశేఖర్

**సోమందేపల్లి సెప్టెంబర్ 29, తెలుగు స్వరం:** ప్రతి విద్యార్థికి మంచి చదువు చెప్పి వారి బంగారు భవిష్యత్ కి నాంది పలకాలని, ప్రతి స్కూల్ కమిటీ చైర్మన్ లు వారి పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు నీరుగంటి చంద్రశేఖర్ కోరారు. మంగళవారం మండల వ్యాప్తంగా స్కూలు కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మంచి పాఠాలు చెప్పి, వారికీ నాణ్యమైన భోజనం అందించడానికి కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి



బంగారు భవిష్యత్ కి మార్గం వేయాలన్నారు. పాపిరెడ్డిపల్లి లోని కేజీబీవీ పాఠశాలలో లో చైర్మన్ గా మణి భగవంత్ ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. సోమందేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ గా జనసేన పార్టీ సుమిత్ర గంగాధర్ రాయల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొనతట్టు పల్లి లో టీడీపీ నాయకులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల చైర్మన్ గా గంగాధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఇర్ఫాన్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల చైర్మన్ గా అంబరీష్, ఉర్దూ పాఠశాల చైర్మన్ గా హిదాయత్ ఖాన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నకున్నారు. ఈ కార్యక్రమం లో ఎంఇఓ ఆంజనేయులు నాయక్, కన్వీనర్ వెంకటేష్, పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి, పట్టణ ఉపాధ్యక్షులు ఆకుల రమణ, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, అన్సర్ భాష, లప్లీ సతీష్, మద్దిలేటి, జెసిబి శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికత, నైపుణ్యాలతోనే దేశాభివృద్ధి సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

బిల్డింగ్) దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలిచినందుకు గాను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీఎస్డీపీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలపర్తి వెంకటేశ్వరరావులకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. ఇదే విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచిన కర్ణాటక, తృతీయ స్థానంలో నిలిచిన ఒడిశా రాష్ట్రాల ప్రతినిధులకు కూడా ఆయన అవార్డులు అందజేశారు.

**భవిష్యత్తు మనదే.. మార్పు అనివార్యం**

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, “భారత్ ఇప్పుడు ఒక నిర్ణయాత్మకమైన దశలో ఉంది. మనకు జ్ఞానం, సాంకేతికత, అపారమైన అవకాశాలు ఉన్నాయి. మన యువతలో అసాధారణమైన ఆకాంక్షలు ఉన్నాయి. ఈ ఆకాంక్షలను నెరవేర్చేందుకు మన పరిపాలనా వ్యవస్థలు సిద్ధంగా ఉన్నాయా? అన్నదే అసలైన ప్రశ్న. రాబోయే 20 ఏళ్లు దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకం” అని విశ్లేషించారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో మార్పులు చూశానని, ఒకప్పుడు కరెంట్, రోడ్లు, కనీసం ట్యాప్ వాటర్ కూడా లేని గ్రామం నుంచి తాను వచ్చానని గుర్తుచేసుకున్నారు. పదుల గ్రామాలకు కలిపి ఒకే ఒక్క టెలిఫోన్ ఉండేదని, అది కూడా పనిచేసేది కాదని నాటి పరిస్థితులను వివరించారు.

**సాంకేతికతతో సుపరిపాలన**

అలాంటి రోజుల నుంచి నేడు డిజిటల్ ఇండియా వరకు దేశం ఎంతో మారిందన్నారు. “గతంలో ఒక ఫైల్ ముందుకు కదలాలంటే ఎల్డీసీ నుంచి అదనపు కార్యదర్శి వరకు 15 నుంచి 20 స్థాయిలు దాటాల్సి వచ్చేది. కొన్నిసార్లు ఫైళ్లు కనపడక రోజుల తరబడి వెతకాల్సి వచ్చేది. కానీ ఈ-ఆఫీస్ విధానంతో ఇప్పుడు నిమిషాల్లో ఫైళ్లను క్లియర్ చేయగలుగుతున్నాం. నేను కూడా రోజుకు 15-20 నిమిషాల్లో ఫైళ్లను పూర్తి చేస్తున్నా” అని తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో అంగన్‌వాడీ టీచర్ కూడా తనకంటే మెరుగ్గా ఉన్నారని ప్రశంసించారు. రియల్ టైం గవర్నెన్స్, డేటా లేక్, కృత్రిమ మేధ (ఏఐ), డ్రోన్లు, సెన్సార్ల వాడకంతో పాలనను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ సేవలను చేరవేయడమే లక్ష్యమని వివరించారు.

**పిల్లి నల్లదా తెల్లదా అనేది ముఖ్యం కాదు.. ఎలుకను పట్టడమే ముఖ్యం!**

ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ‘మిషన్ కర్మయోగి’ ఒక అద్భుతమైన సంస్కరణ అని చంద్రబాబు కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచేందుకు ఇది ఎంతగానో దోహదపడుతోందన్నారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా ఒక సెకండరీ గ్రేడ్ టీచర్ 4,200 కోర్సులు పూర్తి చేసి, జాతీయ స్థాయిలో 14,500 క్రెడిట్లు సాధించడం దీని విజయానికి నిదర్శనమన్నారు. చైనా ఆర్థిక సంస్కరణలను ప్రస్తావిస్తూ, “పిల్లి నల్లదా, తెల్లదా అన్నది ముఖ్యం కాదు, అది ఎలుకలను పడుతుందా లేదా అన్నదే ముఖ్యం” అనే డెంగ్ షియావోపింగ్ సూక్తిని గుర్తుచేశారు. ఫలితాలు రాబట్టడమే మన అంతిమ లక్ష్యం కావాలన్నారు.

**స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యం**

ఆంధ్రప్రదేశ్‌ను ‘స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047’గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటును 15 శాతానికి పైగా సాధించే సత్తా ఏపీకి ఉందన్నారు. “ఆంధ్రప్రదేశ్‌ను మిగతా రాష్ట్రాలకు ఒక పరిశోధన, అభివృద్ధి కేంద్రంగా ఒక ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌గా నిలబెడతాం. ఇక్కడ విజయవంతమైన నమూనాలను ఇతర రాష్ట్రాలు

## పెనుకొండలో 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి-- ఇక్బాల్ భాష



**పెనుకొండ సెప్టెంబర్ 29 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ టీడీపీ మైనార్టీ నాయకులు, రిటైర్డ్ =జ ఉద్యోగి ఇక్బాల్ భాష తన బయోడేటాను సిక్స్‌మెన్ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా పెనుకొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సిక్స్‌మెన్ కమిటీ సభ్యులను కలిసి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని ఆయన కోరారు. పార్టీ పట్ల తనకున్న అనుబంధం, ప్రజాసేవలో తన అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ఇక్బాల్ భాష విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకత్వం తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి అవకాశం కల్పిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు

## సామాన్యులకు తీపికబురు

-మొదటిపేజీ తరువాయి

తొలి దశలో విజయవాడ నగరంలో అమలు చేయనున్నారు. రేపటి నుంచి నగరంలోని అన్ని రైతుబజార్లలో ఈ విక్రయాలు ప్రారంభం కానున్నాయి. విజయవాడలోని ఏపీఐఐసీ రైతుబజార్‌లో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**కొనుగోలుకు నిబంధనలు ఇవే**

సబ్సిడీ ఉల్లిపాయలు కొనుగోలు చేసేందుకు వినియోగదారులకు ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఉల్లి కోసం వచ్చే వారు తమ వెంట తప్పనిసరిగా ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకురావాల్సి ఉంటుంది.

## ఇంటింటా ఓ పారిశ్రామికవేత్త...!!




**అనంతపురం, సెప్టెంబర్ 29 తెలుగు స్వరం.**

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం పట్టణంలోని అలెగ్జాండర్ హోటల్ నందు ఔత్సాహిక పరిశ్రామికవేత్తలకు “ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త” వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి ప్రతి ఒక్కరిని లక్ష్యాధికారులుగా చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుందన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనేక వనరులు ఉన్నాయని యువత వీటిని సద్వినియోగం చేసుకొని తమకు అనుకూలమైన పరిశ్రమలు స్థాపించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. పరిశ్రమలు స్థాపించే వారికి ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తుందని ప్రభుత్వ రాయతీలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ప్రతి కుటుంబంలోని యువతీ యువకులు ముందుకు వచ్చి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలన్నారు. డి ఆర్ డి ఏ, మెప్మా పరిశ్రమల శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రతి ఏడాది ఐదు లక్షల మందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ లక్ష్యాన్ని నెరవేర్చే విధంగా నిరుద్యోగ యువత ముందుకు వచ్చి పరిశ్రమలు స్థాపించి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలన్నారు.

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...యువత పరిశ్రమలు స్థాపించేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రతి కుటుంబం ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతోంది. “వన్ ఫ్యామిలీ -- వన్ ఎంట్రప్రెన్యూర్” కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడటంతో పాటు, అవకాశాలను సృష్టించే స్థాయికి ఎదగాలి. మన చుట్టూ ఉన్న స్థానిక అవసరాలు, ప్రజల సమస్యలు, మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను గుర్తించి వాటికి అనుగుణంగా వ్యాపారాలను ప్రారంభిస్తే మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగంలో యువతకు, మహిళలకు అనేక అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావాలి. అనంతపురం జిల్లాలో అరటి, టమాటా, వివిధ రకాల పండ్లు వంటి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి అవకాశాలు ఉన్నాయి. వీటిని విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి, ప్రాసెసింగ్ మరియు ప్యాకేజింగ్ రంగాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేసి, దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతులు చేసే స్థాయికి మన యువ పారిశ్రామికవేత్తలు ఎదగాలి.ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ మార్కెటింగ్, ఈ-కామర్స్, డిజిటల్ షాపింగ్ వంటి అవకాశాలను ఉపయోగించుకుని మన ఉత్పత్తులను విస్తృత మార్కెట్‌కు తీసుకెళ్లాలి.

ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.... ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. దీంతో ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త వర్క్ షాప్ నిర్వహించి యువతకు పరిశ్రమలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు అనుకూలమైన పరిశ్రమల స్థాపించేందుకు ముందుకు వెళ్లాలన్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతి ఇంటికి ఒక సాఫ్ట్వేర్, ఇంజనీర్ ఒక హార్డ్వేర్ ఇంజనీర్ తయారు చేయాలనే ఉద్దేశంతో హైదరాబాదును హైటెక్ సిటీగా అభివృద్ధి చేసి ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా నేడు ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అనంతపురంలో కియా పరిశ్రమ ఏర్పాటుచేసి తద్వారా 50వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని ఒక పరిశ్రమ ఏర్పాటు చేస్తే దానికి అనుబంధంగా అనేక రకాల స్మాల్ ఇండస్ట్రీస్ వస్తాయన్నారు. దీంతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోయి అభివృద్ధి చెందుతుందన్నారు. గుజరాత్ రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఒక చిన్న పరిశ్రమ ఉంటుందని దీంతో గుజరాత్ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చెందిందన్నారు. మన అనంతపురం జిల్లా వాసులు గుజరాత్ ను ఆదర్శంగా తీసుకొని ఇక్కడ స్వయం సహాయక సంఘ సభ్యులు చిన్నచిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, ఎంఎస్ఎంఈ కోఆర్డినేటర్ శ్రీమతి నాగకుమారి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ శ్రీ వెంకటనారాయణ, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీ లక్ష్మీ ప్రసాద్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ పరమేష్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ కొండయ్య, హాస్పిటల్ కమిటీ సభ్యులు శ్రీ నరసింహులు, డీఆర్డీఏ పీడీ శ్రీమతి శైలజ, జిల్లా వ్యాపారవేత్తలు, పారిశ్రామిక అధికారులు, సిబ్బంది మరియు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## హక్కుల పగ్గాలు మీ చేతికే..!!

-మొదటిపేజీ తరువాయి

పరిష్కారం చూపేలా నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. 30--40 సంవత్సరాల క్రితం ఎస్సీ కుటుంబాలకు కేటాయించిన జెడ్.హెచ్.డీ.సీ. భూములు, అనంతరం సంస్థ నాన్‌ఫంక్షనల్ కావడంతో సాగు చేసుకుంటున్నప్పటికీ ఆయా రైతుల పేర్లపై హక్కులు లేకుండా ఉన్న విషయాన్ని గుర్తించినట్లు చెప్పారు.జేసీ డా. నిధీమీనా మాట్లాడుతూ.. అసలు లబ్ధిదారులు లేదా వారి చట్టబద్ధ వారసులను గుర్తించి, నిబంధనల మేరకు భూములను క్రమబద్ధీకరించే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. రికార్డుల పరిశీలన, సర్వే సబ్ డివిజన్లు, ఎల్‌పీఎంలు, భూముల వర్గీకరణ, వెబ్‌ల్యాండ్ అడంగల్స్ నవీకరణ, గ్రామసభల నిర్వహణ వంటి ప్రక్రియలను పూర్తి చేసినట్లు వివరించారు.జిల్లాలో మూడు మండలాలు, నాలుగు గ్రామాలకు సంబంధించి 304.274 ఎకరాల జెడ్.హెచ్.డీ.సీ. భూములు, 265 మంది లబ్ధిదారుల వివరాలను కమిటీ పరిశీలించిందన్నారు. ఇందులో ఖాజీపేట మండలం చెముళ్లపల్లి, దుంపలగట్టులో 143.956 ఎకరాలు, వల్లూరు మండలం లేబాకలో 42.768 ఎకరాలు, పోరుమామిళ్ల మండలం ఎల్లోపల్లిలో 117.55 ఎకరాలు ఉన్నాయని తెలిపారు.ఖాజీపేట మండలంలోని చెముళ్లపల్లి, దుంపలగట్టు గ్రామాల్లో 150 మంది అర్హులను గుర్తించామని, చెముళ్లపల్లిలో 145 మంది, దుంపలగట్టులో ఐదుగురు ఉన్నారని చెప్పారు. గ్రామసభల్లో ఎలాంటి అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, వివాదాలు నమోదు కాలేదన్నారు. అలాగే లేబాకలో 48 మంది, ఎల్లోపల్లిలో 67 మంది అర్హులను గుర్తించినట్లు తెలిపారు.మైదుకూరు మండలం నంద్యాలంపేటకు సంబంధించిన 47.42 ఎకరాలు, 23 మంది లబ్ధిదారుల అంశం న్యాయస్థానం పరిధిలో ఉందని, డబ్ల్యూ.పీ. నం.23159/2026 కేసు అక్టోబర్ 14న విచారణకు రానున్నందున కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటామని జేసీ డా. నిధి మీనా పేర్కొన్నారు.ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. ఖాజీపేట మండలం చెముళ్లపల్లి గ్రామస్థుల ఎన్నో ఏళ్ల కల నెరవేరుతోందని అన్నారు. భూములు ఉన్నప్పటికీ సరైన హక్కులు లేక ఇబ్బందులు పడుతున్న ఎస్సీ కుటుంబాలకు మంత్రి ఎస్. సవిత, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో రికార్డుల పరిశీలన, ధ్రువపత్రాల తనిఖీ పూర్తి చేసి సుమారు 150 మందికి 150 ఎకరాలపై హక్కులు కల్పించే నిర్ణయం తీసుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ఆయా కుటుంబాల్లో ఆనందం, భరోసాను నింపిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, కడప ఆర్డీవో మురళీ, ఎస్సి కార్పొరేషన్ ఈడీ, డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణకే మినీ గోకులాలు..!!



**పుట్టపర్తి, సెప్టెంబర్ 29 తెలుగు స్వరం.** పశుసంపదను సంరక్షిస్తూ రైతులకు అదనపు ఆదాయం కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మినీ గోకులాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి మండలంలోని పెడబల్లి, బత్తలపల్లి, కోట్లపల్లి, నిడిమామిడి గ్రామాల్లో నూతనంగా మంజూరైన మినీ గోకులాలకు ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి రఘునాథరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేశారు. బత్తలపల్లిలో రైతు ఎల్లయ్య, పెడబల్లిలో రైతు దాసరి ఆంజనేయులు, కోట్లపల్లిలో రైతు రామసుబ్బారెడ్డి, నిడిమామిడిలో రైతు కాయం హరి ఇళ్ల వద్ద ఈ నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుట్టపర్తి నియోజకవర్గంలో రూ.11.33 కోట్ల వ్యయంతో 529 మినీ గోకులాలు మంజూరయ్యాయని తెలిపారు. రైతులు తమ పశువులను వర్షాలు, ఎండలు, ఇతర ప్రతికూల వాతావరణ పరిస్థితుల నుంచి రక్షించుకునేందుకు మినీ గోకులాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పశువుల సంరక్షణకు అవసరమైన సదుపాయాలు కల్పించడం ద్వారా రైతులకు ఆర్థిక భారం తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పాడి పశువుల పెంపకంతో రైతు కుటుంబాలకు అదనపు ఆదాయం లభిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పశుసంపద కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయకుమార్, మాజీ జడ్పీటీసీ శ్రీరామ్ నాయక్, నాయకులు బొమ్మయ్య, నాగరాజు, ఏపీడీ రమేష్ బాబు, ఏపీఓ వరప్రసాద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ పి కుంట మండలంలో పాఠశాలల కమిటీ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం.....

### పెడబల్లి, జౌకల కమిటీ చైర్మన్ ఎన్నిక వాయిదా....



**నంబులపూలకుంట, సెప్టెంబర్ 29, తెలుగు స్వరం (బ్యూరో)** నంబులపూలకుంట మండలంలో 57పాఠశాలల కమిటీ చైర్మన్ ఎన్నికల్లో పెడబల్లి, జౌకుల ఈ రెండు పాఠశాలలు మాత్రం వాయిదా పడ్డాయి 55 పాఠశాలలు చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని మంగళవారం మండల విద్యాశాఖ అధికారులు, గోపాల్ నాయక్, సుబ్బిరెడ్డి తెలిపారు, ఈ పాఠశాలల చైర్మన్ ఎన్నిక ప్రశాంతంగా జరగడానికి మండల తెదేపా కన్వీనర్ శ్రీ రాముల నాయుడు మండల క్లస్టర్ ఇంచార్జ్ దండే రవిశంకర్, తెదేపా నాయకుల పాల్గొని ప్రశాంతంగా చైర్మన్ ,వైస్ చైర్మన్, ఎన్నికలు నిర్వహించారు. నంబులపూలకుంట ఉన్నత పాఠశాలలో చైర్మన్, కే రేణుక, వైస్ చైర్మన్ ఎస్ మౌలాబి, తూర్పునడం పల్లి ఉన్నత పాఠశాలలో చైర్మన్ చిన్నవేమయ్య, వైస్ చైర్మన్ ఎస్ వాణి, గూటిబైలు ఉన్నత పాఠశాలలో చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కే అంజనమ్మ, ధనియాలు చెరువు ఉన్నత పాఠశాలలో చైర్మన్ భారతి, వైస్ చైర్మన్ ఆంజనేయులు, కస్తూరిబా పాఠశాలలో చైర్మన్ రాజేశ్వరి, వైస్ చైర్మన్ వెంకటయ్య, వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో చైర్మన్ వైస్ చైర్మన్ లు మండల తెదేపా నాయకులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు, కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఆయా పాఠశాలలో పిల్లలకు మెరుగైన విద్య అందించే విధంగా, ఉపాధ్యాయులతో చర్చించడం,, మౌలిక వసతులు, చేయవలసిన అభివృద్ధిపై, తదితర వంటి సమస్యలను పరిష్కరించే విధంగా తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవమైన చైర్మన్లు, వై చైర్మన్లుచే ప్రధానోపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు.

## గర్భిణీ లకు వైద్య పరీక్షలు



**సోమందేపల్లి సెప్టెంబర్ 29, తెలుగు స్వరం:** మండల కేంద్రంలోని పిహెచ్ సి వైద్యశాలలో మంగళవారం పందిపర్తి, మాగే చెరువు, మండ్లి, జూలుకుంట, బ్రహ్మసముద్రం గ్రామాల నుండి వచ్చిన గర్భిణీ మహిళలకు వైద్యాధికారి ఓంకార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, ఎత్తు, బరువు, రక్తహీనత, పిండస్థ పరీక్షలు నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం గీతా నగర్ లోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కేవీ మల్లికార్జున ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మరియు గర్భవతులు అతనికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రవీంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెనుకొండ 18వ వార్డు కౌన్సిలర్, చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించండి -- గాయత్రి



**పెనుకొండ సెప్టెంబర్ 29 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో 18వ వార్డు కౌన్సిలర్‌తో పాటు చైర్మన్‌గా పోటీ చేసేందుకు అభ్యర్థి గాయత్రి తన బయోడేటాను హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథికి అందజేశారు.
పెనుకొండ పట్టణంలోని మడకశిర రోడ్డులో ఉన్న ఎంపీ కార్యాలయంలో బీకే పార్థసారథిని కలిసి గాయత్రి తన బయోడేటాను సమర్పించారు. 18వ వార్డు కౌన్సిలర్, చైర్మన్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి అవకాశం కల్పిస్తుందనే ఆశాభావాన్ని గాయత్రి వ్యక్తం చేశారు.

## పెనుకొండ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి -- జావిద్

**ఎంపీ పార్థసారథికి దరఖాస్తు అందజేత**



**పెనుకొండ సెప్టెంబర్ 29 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో 6వ వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసేందుకు అభ్యర్థి జావిద్ తన బయోడేటాను హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథికి అందజేశారు. పెనుకొండ పట్టణంలోని మడకశిర రోడ్డులో ఉన్న ఎంపీ కార్యాలయంలో బీకే పార్థసారథిని కలిసి తన బయోడేటాను సమర్పించారు. 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. పార్టీ నాయకత్వం తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి అవకాశం కల్పిస్తే అభివృద్ధికి కృషి చేస్తానని జావీద్ తెలిపారు.

## సప్పలమ్మ గుడి అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎంపీ పార్థసారథి



**పెనుకొండ సెప్టెంబర్ 29 తెలుగు స్వరం:** పెనుకొండ పట్టణంలోని కోనాపురం ఎస్సీ కాలనీలో ఉన్న సప్పలమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కాలనీ వాసులు హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథిని కోరారు. కాలనీ వాసుల విజ్ఞప్తికి స్పందించిన ఎంపీ బీకే పార్థసారథి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో సప్పలమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించిన ఎంపీకి కాలనీ వాసులు సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం-- ఎంపీ పార్థసారథి



**పెనుకొండ సెప్టెంబర్ 29 తెలుగు స్వరం:** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని హిందూపురం ఎంపీ బీకే. పార్థసారథి అన్నారు. కొత్తచెరువులో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మినీ గోకులం షెడ్డు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ.. మినీ గోకులం షెడ్ల ద్వారా పశుపోషకులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పశువుల సంరక్షణకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో రైతులకు ఆర్థికంగా కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పి.రొప్పాల గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం



**రొద్దం సెప్టెంబర్ 29 తెలుగు స్వరం:** రొద్దం మండలంలోని పి.రొప్పాల గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలో తాగునీటి ఇబ్బందులతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న విషయాన్ని మండల టీడీపీ కన్వీనర్ నరహరి మంత్రి సవిత దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి సవిత పి.రొప్పాల గ్రామంలో నూతన బోరు వేయించారు. బోరు తవ్వకంలో సుమారు మూడు అంగుళాల మేర నీరు లభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. చాలాకాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్న మంత్రి సవితకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి తాగునీటి సౌకర్యం అందుబాటులోకి రావడంతో తమ ఇబ్బందులు తొలగనున్నాయని వారు పేర్కొన్నారు.

## సీతారాంపురం కాలనీలో అంగన్‌వాడీ ఉత్సవాలు



**పరిగి సెప్టెంబర్ 29 తెలుగు స్వరం:** పరిగి మండలంలోని పరిగి పంచాయతీ పరిధి సీతారాంపురం కాలనీలో అంగన్‌వాడీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీడీపీఓ శాంతలక్ష్మి, సూపర్‌వైజర్ లలిత పాల్గొన్నారు. అంగన్‌వాడీ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు, మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. చిన్నారుల పోషణ, ఆరోగ్యం, విద్యతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండలో ప్రభుత్వ పాఠశాలల్లో సజావుగా ఎస్ఎంసీ ఎన్నికలు



**పెనుకొండ సెప్టెంబర్ 29 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికల ప్రక్రియ మంగళవారం సజావుగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యంతో కమిటీలను ఎన్నుకున్నారు. పెనుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి 15 మంది, ఉపాధ్యాయులు, ఎన్‌జీవీ, పూర్వ విద్యార్థుల నుంచి మరో 5 మంది కలిపి మొత్తం 20 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. అనంతరం చైర్‌పర్సన్‌గా రాధమ్మ, వైస్ చైర్మన్‌గా బాలు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా సెంట్రల్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చైర్‌పర్సన్‌గా శ్రీదేవి, వైస్ చైర్మన్‌గా బాబావలి, జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్‌లో చైర్‌పర్సన్‌గా ఉమాదేవి, వైస్ చైర్మన్‌గా వి. శ్యామల, సెంట్రల్ ప్రాథమిక పాఠశాలలో చైర్మన్‌గా బాబా, వైస్ చైర్మన్‌గా పద్మ ఎన్నికయ్యారు. పెనుకొండ పట్టణంలోని జిఐసి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కూడా ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చైర్మన్‌గా సునీత, వైస్ చైర్మన్‌గా అర్చన ఎన్నికయ్యారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు కొండాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కూడా ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి 15 మంది కమిటీ సభ్యులుగా ఎన్నిక కాగా, చైర్‌పర్సన్‌గా ఎస్. రూప, వైస్ చైర్‌పర్సన్‌గా చంద్రకళ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఇస్లాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చైర్‌పర్సన్‌గా అనిత, వైస్ చైర్‌పర్సన్‌గా మాధవి ఎన్నికయ్యారు. ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీలు పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదల, అవసరమైన మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో పెనుకొండ మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, స్థానిక నాయకులు త్రివేంద్ర, బాబుల్ రెడ్డి పులుగూర శ్రీనివాసులు సుబ్రహ్మణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తెదేపాలోకి 50 ముస్లిం కుటుంబాలు, యువత చేరిక...,

**చేరిన కుటుంబాలకు ఎమ్మెల్యే కందికుంట**
**పార్టీలోకి చేరిన వారికి**
**తెదేపా కండవలు కప్పి ఆహ్వానం పలికారు..**



**కదిరి, నంబులపూలకుంట, సెప్టెంబర్ 29, తెలుగు స్వరం (బ్యూరో)** కదిరి పట్టణంలోని 50 కుటుంబాల ముస్లింలు, యువత తెదేపా పార్టీలోకి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వారి కార్యాలయంలో మంగళవారం చేరారు. ఎమ్మెల్యే వారిని సాధారణంగా ఆహ్వానించి తెదేపా కండవాలు వేసి అభినందించారు. కదిరి పట్టణంలోని 12వ, నూతన 14వ వార్డుల్లో ఉన్నటువంటి ముస్లింలు చేశారు.వార్డు ఇంచార్జ్ కోలార్ ఫరీద్ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. కార్యక్రమంలో ఖాదర్ భాష, రియాజ్, బండి బాక్సు, బాబా ఫక్రుద్దీన్, పటాన్ గౌస్, నిజాం, మహమ్మద్, ఇమ్రాన్, ఆరిఫ్ ఉల్లా, మొగల్ బాబా, బాబ్జాన్, అల్లాబకాష్, ఇబ్రహీం, నాసిర్, యూసుఫ్, అబిద్, ముబారక్, అతహర్, జబిఉల్లా, షకీర్, నజీర్, సాదిక్ తదితరులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గారు ముస్లిం కుటుంబాలు, యువతకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా టీడీపీలోకి ఆహ్వానించారు. కదిరి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పార్టీతో కలిసి పనిచేయాలని వారికి సూచించారు.ముస్లిం మైనార్టీ కుటుంబాలు, యువత టీడీపీలో చేరడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కదిరి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## కేంకర గ్రామంలో ఘనంగా మారమ్మ దేవి హారతి ఉత్సవాలు.



**అమరాపురం సెప్టెంబర్ 29 తెలుగు స్వరం.** అమరాపురం మండల పరిధిలోని కెంకెర గ్రామంలో మంగళవారం ఘనంగా మారమ్మ దేవికి హారతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు మారమ్మ దేవి ఆలయ కమిటీ సభ్యులు బాలాజీ, భీమన్న, గోపీనాథ్, హనుమంతరాయ తదితరులు ఉదయకాలమే, వివిధ రకాల పూజలు నిర్వహించి మారమ్మ దేవిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి డప్పు వాయిద్యాలతో మేళా తాళాలతో గ్రామం నుంచి ఊరి పొలిమేర వరకు తీసుకుని వెళ్లి కరకట్ట మీద మారమ్మ దేవిని కూర్చోబెట్టి హారతి ఉత్సవాలను మారమ్మ దేవికి సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఊరి పొలిమేర నుంచి డప్పు వాయిద్యాలతో మేళా తాళాలతో మారమ్మ దేవిని వివిధ సాంస్కృతి కార్యక్రమాలతో గ్రామాలలో ఊరేగింపుగా తీసుకువచ్చి రాత్రి వరకు వీధి వీధినా ఊరేగింపుతో ప్రజలు మారమ్మ దేవికి తమ మొక్కుబడులను తీర్చుకొని వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాన్ని వినియోగించారు ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మారమ్మ దేవి కృపకు పాత్రులు అయినట్టు మారమ్మ దేవి ఆలయ కమిటీ సభ్యులు బాలాజీ, భీమన్న, హనుమంతరాయ, గోవిందరాయ, గోపి తదితరులు మరియు గ్రామస్తులు తిప్పేస్వామి, శ్రీనివాస్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, యజమానులు దేవరాజు చంద్రప్ప శివన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా స్కూల్ కమిటీ ఎన్నికలు. ఎంఈఓ సత్యనారాయణ.



**అమరాపురం సెప్టెంబర్ 29 తెలుగు స్వరం.** అమరాపురం మండల పరిధిలోని ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత,ప్రాథమిక ప్రవేట్ పాఠశాలలు, పి ఎం శ్రీ ఆదర్శ పాఠశాల, అంబేద్కర్ గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు స్థానిక నాయకులతో కలిసి సజావుగా స్కూల్ కమిటీ ఎన్నికలను నిర్వహించినట్లు మండల విద్యాధికారి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలసి చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నుకున్నట్లు మండల విద్యాధికారి సత్యనారాయణ తెలియజేశారు, పాఠశాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల విధులు బాధ్యతలు ఏ విధంగా నిర్వహించాలో చైర్మన్ వైస్ చైర్మన్ పై తమ విధుల పట్ల నిబద్ధతతో పనిచేయడానికి కూటమి ప్రభుత్వం ఈ ఎస్ఎంసి ఎన్నికలను నిర్వహించినట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి స్థానిక నాయకులు పెద్ద ఎత్తున ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో తరలి వెళ్లి తమ పిల్లలు ఏ పాఠశాలలో అయితే చదువుతున్నారు ఆ పాఠశాలలో వెళ్లి తమ వంతు బాధ్యతను నిర్వహించినట్టు తమకు ఎవరైతే అనుకూలంగా ఉంటారో అలాంటి వ్యక్తిని చైర్మన్గా వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నట్లు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ కృష్ణమూర్తి ఎస్సీ సెల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు జయకుమార్, కేఎన్ఎం శివకుమార్, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగోవనపల్లి మంజునాథ్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, హేమావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గొల్లమర నపల్లి రామచంద్రప్ప పంచాయతీ కన్వీనర్ తిప్పర్జ, విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పెద్ద ఎత్తున స్కూల్ కమిటీ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఎస్ఎంసి కమిటీ ఎన్నికల్లో పరిశీలకులుగా మండల విద్యాధికారి వ్యవహరించడం జరిగిందని అన్నారు.

## పెద్దమంతూరు జడ్పీ హైస్కూల్‌లో సజావుగా ఎస్ఎంసీ ఎన్నికలు



**రొద్దం సెప్టెంబర్ 29 తెలుగు స్వరం:** మండలంలోని పెద్దమంతూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నూతన పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. కూటమి నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో ఎస్ఎంసీ చైర్మన్‌గా చెరుకూరు కె.అంజి, వైస్ చైర్మన్‌గా తిమ్మాపురం కె.యశోదమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కూటమి ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి ఎస్ఎంసీలు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరెడ్డిపల్లిలో ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎంసీ ఎన్నికలు



**పెనుకొండ సెప్టెంబర్ 29 తెలుగు స్వరం:** పెనుకొండ మండలంలోని వెంకటరెడ్డిపల్లి ఎం.పీ.యూ.పీ. పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు ఏకగ్రీవంగా ప్రశాంతంగా ముగిశాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో గ్రామస్తులు, ఎస్ఎంసీ సభ్యులు దాదాపు 50 మంది పాల్గొన్నారు. ఎన్నికల్లో ఎస్ఎంసీ చైర్మన్‌గా రవీంద్రరెడ్డి, వైస్ చైర్మన్‌గా ఏ.అన్నమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది గిరిజమ్మ, భారతి, కరుణకుమారి, రేష్మాభాను, ఆనందమ్మ, నరేష్‌కుమార్, బాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## పెనుకొండలో 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి-- ఇక్బాల్ భాష



**పెనుకొండ సెప్టెంబర్ 29 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ టీడీపీ మైనార్టీ నాయకులు, రిటైర్డ్ =జ ఉద్యోగి ఇక్బాల్ భాష తన బయోడేటాను సిక్స్‌మెన్ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా పెనుకొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సిక్స్‌మెన్ కమిటీ సభ్యులను కలిసి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని ఆయన కోరారు. పార్టీ పట్ల తనకున్న అనుబంధం, ప్రజాసేవలో తన అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ఇక్బాల్ భాష విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకత్వం తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి అవకాశం కల్పిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881